Telangana Rakshana Sena

Kalvakuntla Kavitha
President

హైదరాబాద్,

1 నవంబర్ 2026.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు,

గౌరవ ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్రం

విషయము : జనగణనలో ఓబీసీల కులాల నమోదుకు ప్రత్యేక కాలమ్, ఆదివాసీల మతాన్ని ప్రత్యేకంగా నమోదు చేయాలని కోరుతూ ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడం గురించి

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణనపై దేశంలోనే అత్యధిక జనాభా ఉన్న ఓబీసీల నుంచి అనేక అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. జనగణనలో ఓబీసీ కులాలను ప్రత్యేకంగా నమోదు చేసి వారి జనాభా ఎంత ఉందనే విషయం బహిర్గతం చేయాలని దేశ వ్యాప్తంగా అనేక ఓబీసీ సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. పలు ఓబీసీ సంఘాలు వారి ఆందోళనను తెలంగాణ రక్షణ సేన పార్టీగా మా దృష్టికి తీసుకువచ్చాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా ఓబీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం అందాల్సిన ఫలాలు అందడం లేదు. దేశవ్యాప్తంగా ఓబీసీలు ఎంత జనాభా ఉన్నారు అనే దానికి చట్ట పరమైన లెక్కలు లేకపోవడమే ఇందుకు కారణం. ఓబీసీల ఆందోళనను ప్రతి రాజకీయ పార్టీ పరిగణలోకి తీసుకొని వారికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. జనగణనలో కులం నమోదుకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసిన వారు ఏ ఓబీసీలు అని చెప్పేందుకు ప్రత్యేకంగా కాలమ్ లేదు. ఫలితంగా వారిని ఇతర కులాల జాబితాలో చేర్చాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఎస్సీ, ఎస్టీల జనాభా నమోదు చేసినట్టుగానే ఓబీసీల జనాభాను ప్రత్యేకంగా నమోదు చేయాలి.. అప్పుడే ఓబీసీల జనాభా ఎంత అనే దానిపై స్పష్టత వస్తుంది. ఇందుకోసం తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ ను ప్రత్యేకంగా సమావేశపరిచి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని

040 – 2351 11111
telanganarakshanasenaparty@gmail.com
8-2-316/6/H, Road No. 14, Near Asha Hospital,
Banjarahills, Hyderabad – 500034, Telangana.

Kalvakuntla Kavitha
President

సూచిస్తున్నాము. డిసెంబర్ నెల నుంచి ఇంటింటి జనగణన ప్రక్రియ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఈమేరకు తీర్మానం చేయాలని కోరుతున్నాము.

దేశ మూలవాసులైన ఆదివాసీల జీవన విధానం అత్యంత ప్రత్యేకమైనది. ప్రకృతిని, అడవిని తమ వేల్పుగా పూజించడం ఆదివాసీల ప్రత్యేకత. ఒక్కో ఆదివాసీ తెగ ఒక దేవతను, పశువును, పక్షిని, చెట్టును పూజిస్తున్న విషయం ఆయా ఆదివాసీ తెగల వారు మా దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేక జీవన విధానం ఉన్న ఆదివాసీల మతాన్ని కూడా ప్రత్యేకంగా నమోదు చేయాల్సిన అవసరం ఉన్నది. గతంలో చేపట్టిన జనగణనలో ఆదివాసీల మతాన్ని ప్రత్యేకంగా నమోదు చేశారు. ప్రస్తుత జనగణన లో ఆదివాసీల మతాన్ని ప్రత్యేకంగా నమోదు చేసే అవకాశం లేకుండా చేశారు. దీనిపై ఆదివాసీలు ఆందోళనలో ఉన్నారు. వారిలో ఉన్న ఆందోళనను పరిగణలోకి తీసుకొని అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో జనగణనలో ఆదివాసీల మతాన్ని ప్రత్యేకంగా నమోదు చేయాలని కోరుతూ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరుతున్నాము. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రత్యేక అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాల నిర్వహణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచిస్తున్నాము.

ధన్యవాదములతో

కల్వకుంట్ల కవిత,
అధ్యక్షులు, తెలంగాణ రక్షణ సేన,
పార్లమెంట్ మాజీ సభ్యులు (లోక్ సభ)